క్లుప్తంగా

పోలేరమ్మకు ఎమ్మెల్యే కిలారి ప్రత్యేక పూజలు



చేబ్రోలు: కొత్తరెడ్డిపాలెం గ్రామంలోని పోలేరమ్మకు పొన్నూరు శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా స్థానిక భక్త బృందం వివిధ కార్యక్రమాలను నిర్వహించింది. అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



పెదనందిపాడు: కొండపాటూరు శ్రీ పోలేరమ్మ తిరునాళ్లకు వెళ్తున్న భక్తులకు దాతలు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. మంగళవారం మధ్యాహ్నం పెదనందిపాడు బొడ్డురాయి సెంటర్‌లో వైఎస్సార్ సీపీ షోషల్ మీడియా కన్వీనర్ చీమకుర్తి లోకేష్, శాలి వాహన సంఘం మండలాధ్యక్షుడు చల్లగిరి శ్రీనివాసరావు, విశ్రాంత ఆర్మీ ఉద్యోగులు మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు.

నేడు ఎమ్మెల్యే వెంకట రోశయ్య నంబూరు రాక

పెదకాకాని: నంబూరు గ్రామంలో సుమారు రూ.2 కోట్లతో నిర్మించబోయే సిమెంటు రోడ్లు, సైడ్ కాల్వలు,కల్వర్టుల పనులకు శంకుస్థాపన చేసేందుకు బుధవారం ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య విచ్చేయనున్నట్లు ఎంపీడీఓ బీవీ మల్లేశ్వరరావు మంగళవారం తెలిపారు. నంబూరు గ్రామంలో 3 వార్డు నాగారపు గుడి వెనుక సీసీ రోడ్డు, విజయ భాస్కర్ నగర్ లోని 15,16,17 వార్డుల్లో సైడ్ కాల్వల నిర్మాణం, ముస్లిమ్‌ల ఈద్గా , వాటర్ ట్యాంక్ మధ్య ప్రహరీ నిర్మాణం, 11 వార్డులోని లైబ్రరీ వద్ద సైడ్‌కాల్వల నిర్మాణం, అలీ రఫత్ కాలనీ లోని రెండవ లైనులో సీసీ రోడ్డు, కల్వర్టుల నిర్మాణం పనులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందన్నారు.

14న 'విజ్ఞాన్'లో సాంస్కృతిక, క్రీడా మహోత్సవం

గుంటూరు రూరల్: పెదపలకలూరు గ్రామంలోని విజ్ఞాన్ డిగ్రీ, పీజీ కళాశాలలో ఈ నెల 14, 15 తేదీల్లో విజ్ఞాన్ స్రవంతి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ వి.అనూరాధ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా సాంస్కృతిక, క్రీడా మహోత్సవం నిర్వహిస్తారన్నారు. విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. పురుషులకు, మహిళలకు విడివిడిగా క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, త్రోబాల్, బాడ్మింటన్, టెన్నికాయిట్, షాట్‌పుట్, రన్నింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వ్యాసరచనలు, నాటికలు, క్విజ్, నృత్య పోటీలూ ఉంటాయని చెప్పారు. ఈ మెగా ఈవెంట్‌కు ఇంటర్, డీగ్రీ, పీజీ విద్యార్థులు అర్హులని స్పాట్ రిజిస్ట్రేషన్ అవకాశం కలదని తెలిపారు. మరిన్ని వివరాలకు 98663 99808, 85005 04361 నంబర్లకు సంప్రదించాలని చెప్పారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు విచారణ చేపట్టిన డీఎస్పీ



పెదకాకాని: వ్యవసాయ పరపతి సంఘం చైర్‌పర్సన్‌ను కులం పేరుతో దూషించారని నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై మంగళగిరి డీఎస్పీ జె.రాంబాబు తక్కెళ్ళపాడు విచారించారు. తక్కెళ్ళపాడు వ్యవసాయ పరపతి సంఘం చైర్ పర్సన్‌గా మేరుగ సుబ్బారావు, పర్సన్‌లుగా కూచిపూడి చిన్నప్ప, నీలం నాగేశ్వరరావు పనిచేస్తున్నారు. సొసైటీలో ఐదు నెలల క్రితం కమిటీ భవనానికి ప్రహరీ, ఆర్చి, వాష్ రూమ్‌లు, రోడ్లు, పెయింటింగ్‌లు ఏర్పాటు చేసే విధంగా తీర్మానం చేశారు. శిలాఫలకాలు ఏర్పాటు చేసేందుకు పనులు చేపట్టారు. దీనిపై గ్రామానికి చెందిన అయినంపూడి లింగయ్య, మోపర్తి వేణు, మాచవరపు మల్లేశ్వరరావు, బీరవునేని లక్ష్మణరావు వాగ్వివాదానికి దిగారు. ఎవరిని అడిగి బొమ్మలు పెడుతున్నావు అంటూ కులంపేరుతో దూషించారు. అంతే కాకుండా శిలాఫలకాలను ధ్వంసం చేస్తామని హెచ్చరించారు. మార్చి 25వ తేదీ రాత్రి సొసైటీ గోడకు అమర్చిన శిలా ఫలకాలను ధ్వంసం చేశారు. దీనిపై సొసైటీ చైర్‌పర్సన్ మేరుగ సుబ్బారావు ఫిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తులో బాగంగా ఫిర్యాదు దారుడు మేరుగ సుబ్బారావును విచారించి వివరాలు నమోదు చేశారు. ఈ దర్యాప్తులో సీఐ బండారు సురేష్‌బాబు, సిబ్బంది ఉన్నారు.

అభివృద్ధి, సంక్షేమం జగనన్నకు రెండు కళ్లు

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే మేకతోటి సుచరిత
- నగర సుందరీకరణకు, అభివృద్ధికి కృషిచేస్తున్నాం
- నగర మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చేకూరి కీర్తి
- నమ్మర్‌పేట చెరువు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే సుచరిత, కమిషనర్ కీర్తి, సీఈఓ రామ్ ప్రసాద్

గుంటూరు రూరల్: అభివృద్ధి, సంక్షేమం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రెండు కళ్లు అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే మేకతోటి సుచరిత పేర్కొన్నారు. మంగళవారం నగర శివారులోని 41వ డివిజన్ నమ్మర్ పేట చెరువు అభివృద్ధి పనులకు గుంటూరు నగర కార్పొరేషన్ కమిషనర్ చేకూరి కీర్తి, ఐటీసీ అగ్రి బిజినెస్ సీఈఓ రామ్ ప్రసాద్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే సుచరిత మాట్లాడుతూ గుంటూరు నగరాభివృద్ధిలో కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యం కూడా కీలకమన్నారు. ప్రజా ఉపయోగ కార్యక్రమాలకు ఐటీసీ బంగారు భవిష్యత్తు సంస్థ ముందుకు రావడం, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్ఆర్)లో భాగంగా చెరువు అభివృద్ధికి కృషిచేయటం అభినందనీయమన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతుందని, త్వరలో కమర్షియల్ హబ్‌గా మరబోతుందని పేర్కొన్నారు. చెరువుని అభివృద్ధి చేసి, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇప్పటికే స్వర్ణ భారతి నగర్, ఇన్నర్ రింగ్ రోడ్డు చుట్టుపక్కల రోడ్లు, డ్రెయిన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కమిషనర్ కీర్తి మాట్లాడుతూ గుంటూరు నగరంలో పార్క్‌లను, వాకింగ్ ట్రాక్‌లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. నగరంలోని కార్పొరేట్ సంస్థలు కూడా నగర ప్రజల ఆహ్లాదం, ఆరోగ్యం కోసం సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలని కోరారు. నమ్మర్ పేట చెరువు సుందరీకరణకు ముందుకొచ్చిన ఐటీసీ బంగారు భవిష్యత్ సంస్థకు నగరపాలక సంస్థ తరుపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇన్నర్ రింగ్ రోడ్డు మూడో దశ పనులు పురోగతిలో ఉన్నాయని చెప్పారు. ఐటీసీ అగ్రి బిజినెస్ డివిజన్ సీఈఓ హెచ్ఎస్ రామ ప్రసాద్ మాట్లాడుతూ నమ్మర్ పేట చెరువు వద్ద వాకింగ్ ట్రాక్, ఫెన్సింగ్, గ్రీనరిని అభివృద్ధి చేస్తామన్నారు. పనులు వెంటనే ప్రారంభించి త్వరలో ప్రజలకు అందుబాటులో తెస్తామని చెప్పారు.ఐటీసీ బంగారు భవిష్యత్తు ఆధ్వర్యంలో అమరావతి రోడ్డులో నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లోని విద్యార్థులతో ఆయన మాట్లాడారు. గ్రామీణ పేద విద్యార్థులకు ఉచిత వసతి, శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఆర్‌బీ డైరెక్టర్ పిల్లి మేరీ, కార్పొరేటర్లు స్మిత పద్మజ, ఏరువ సాంబిరెడ్డి, అగ్రి బిజినెస్ హెచ్ఆర్ పవన్, ఎమ్మెస్కే ఆర్ఎం గౌరీ నాయుడు, సురేష్, నారాయణ, బాబురెడ్డి, నగరపాలక సంస్థ ఎస్ఈ భాస్కర్, ఈఈ శాంతి రాజు, ఏడీహెచ్ రామారావు, ఎస్ఎస్ సోమశేఖర్ పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే



పూలే చిత్రపటానికి నివాళి

పెదనందిపాడు: బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని ఎస్టీయూ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ గేరా మోహన్‌రావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక గ్రంథాలయంలో పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. గ్రంథాలయ నిర్వాహకురాలు పి.సుభాషిణి, విశ్రాంత ఉపాధ్యాయుడు జి.రమేష్, జి.సాయిబాబు, కొత్త శ్రీనివాస గుప్తా, రామారావు నాయక్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందును ప్రారంభిస్తున్న వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసీ ధర్మచరణ్

గుంటూరు రూరల్: మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసీ ధర్మ చరణ్ పేర్కొన్నారు. మంగళవారం నగర శివారులోని గోరంట్ల గ్రామంలో మాజీ సర్పంచ్ యర్రంశెట్టి వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన రంజాన్ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసమని నెల రోజులపాటు ఉపవాసం ఉండి అల్లాను కొలిస్తే తమ కోరికలు నెరవేరుతాయని తెలిపారు. భగవంతుడిని ఎన్ని రూపాలలో కొలిచినా నిజాయితీగా ప్రార్థన చేస్తే కరుణ చూపుతాడన్నారు. ప్రత్యేక ప్రార్థనలు చేసి ఇఫ్తార్ విందు ప్రారంభించారు. కార్యక్రమంలో యర్రంశెట్టి సూరి, పసుపులేటి శ్రీనివాసరావు, తాళ్ళ ప్రసాద్, తోట రంగారావు, వై.విజయ్, ఇక్కుర్తి వెంకటేష్, వెంకటరావు, సాయిరాం తదితరులు న్నారు.

నలభై మొబైల్‌ఫోన్లు అప్పగింత



బాధితులకు మొబైల్‌ఫోన్లను అప్పగించిన జిల్లా ఎస్పీ ఆరిఫ్‌హాఫీజ్

నగరంపాలెం: మొబైల్‌ఫోన్లను పొగొట్టుకున్న బాధితులకు అప్పగించే ప్రక్రియ కొనసాగుతుందని జిల్లా ఎస్పీ కె.ఆరిఫ్‌హాఫీజ్ అన్నారు. నలభై మంది బాధితులకు పొగొట్టుకున్న మొబైల్‌ఫోన్లను మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయం (డీపీఓ) ఆవరణలో ఎస్పీ ఆరిఫ్‌హాఫీజ్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా బాధితులు ఉన్నట్‌లైతే జిల్లా పోలీస్ వాట్సాప్ నంబర్ 8688831574కు హాయ్ అని మేసేజ్ పంపించాలని అన్నారు. తద్వారా ప్రత్యేక పోలీస్ బృందంతో మొబైల్‌ఫోన్లను గుర్తిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్పీలు కె.సుప్రజ (పరిపాలన), ఎ.శ్రీనివాసరావు (క్రైం), ఎస్‌బీ సీఐ శ్రీనివాసరావు, ఆర్ఐ థామస్‌రెడ్డి, ఐటీ కోర్ ఇన్‌చార్జి ఎస్ఐ వెంకటకష్ణ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఐజీని కలిసిన జిల్లా ఎస్పీ

నగరంపాలెం: విశాఖపట్నం సిటీ కమిషనర్‌గా బదిలీపై వెళ్తున్న గుంటూరు రేంజ్ ఐజీ డాక్టర్ సి.ఎం.త్రివిక్రమవర్మను మంగళవారం కలెక్టరేట్ రోడ్‌లోని ఆయన బంగ్లాలో జిల్లా ఎస్పీ కె.ఆరిఫ్‌హాఫీజ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

అలరించిన సందేశాత్మక, హాస్య నాటికలు



గమ్యస్థానాల వైపు నాటికలోని దృశ్యం

నగరంపాలెం: స్థానిక కొరిటెపాడు ఎల్‌వీఆర్ క్లబ్, రీడింగ్ రూమ్‌లో కైకాల సత్యనారాయణ/ తమ్మారెడ్డి చలపతిరావు కళా ప్రాంగణంపై వైష్ణవి ఫిలిమ్స్, కళా విపంచి, గుమ్మడి శ్రీమన్నారాయణ కళా సమితి, గుంటూరు ఎన్టీఆర్ కళాపరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నాటకోత్సవాలు ప్రారంభమయ్యాయి. కళాసౌధ అధ్యక్షులు బి.వేదయ్య, ఎల్‌వీఆర్ క్లబ్, రీడింగ్ రూమ్ కళలు, వైజ్ఞానిక సాంస్కృతిక విభాగం పాలకవర్గ సభ్యులు రామకృష్ణప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. రామకష్ణప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 17 వరకు నాటకోత్సవాలు కొనసాగుతాయని, బుధవారం హైదరాబాద్ వారి గ్రహణం, పొన్నూరు వారి కాపలా నాటికలు ప్రదర్శితమవుతాయని అన్నారు. వై.కే.నాగేశ్వరరావు ద్వితీయ నాటకోత్సవాల్లో భాగంగా గోపరాజు దర్శకత్వం వహించిన కొలకలూరి ఆర్ట్స్ వారి గమ్యస్థానాల వైపు అనే నాటిక సందేశాత్మకంగా ప్రదర్శించారు. అనంతరం పండు క్రియేషన్స్ వారి గోవిందరాజుల నాగేశ్వరావు రచించగా, బాలినేని నాగేశ్వరరావు దర్శకత్వం వహించిన కొప్పోలువారి పక్కింటి మొగుడు అనే హాస్య నాటిక ప్రేక్షకులను అలరించింది.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

పెదకాకాని: ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం పెదకాకానిలో చోటు చేసుకుంది. పోలీసులు కథనం మేరకు.. పెదకాకాని పాతూరు ఎస్టీ కాలనీలో ఉసర్తి శ్రీనివాసరావు విజయలక్ష్మి దంపతులు నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు సంతానం. కొంతకాలంగా శ్రీనివాసరావు కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. మంగళవారం నొప్పి ఎక్కువ కావడంతో ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి.. ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని సోదరుడు ప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బండారు సురేష్‌బాబు తెలిపారు.

మహిళపై దాడిచేసిన వ్యక్తి అరెస్టు

గుంటూరు ఈస్ట్: మహిళపై కత్తితో దాడిచేసిన వ్యక్తిని పట్టాభిపురం పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు.. విద్యానగర్ 3వలైనులో నివసించే అక్కినేని సౌజన్యను ఈనెల 3వ తేదీ ఇంట్లో పనిచేసే నూజివీడుకు చెందిన ఎం.వెంకటేష్ కత్తితో పొడిచి గాయపరిచాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడిని మంగళవారం అరెస్టు చేశారు.

మజ్జిగ పంపిణీ అభినందనీయం

నగరంపాలెం: వాసవీ క్లబ్ గుంటూరు కింగ్స్/ వాసవీ క్లబ్ గుంటూరు క్వీన్స్ ఆధ్వర్యంలో గుంటూరు ఫ్యాన్సీ అసోసియేషన్ సౌజన్యంతో మంగళవారం కొత్తపేటలోని ఫ్యాన్సీ కల్యాణ మండపం వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని డెప్యూటీ మేయర్ షేక్ సజీల ప్రారంభించారు. గత 13 రోజులుగా కొనసాగుతున్న పంపిణీ కార్యక్రమాన్ని ఆమె అభినందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు షేక్ షౌకత్, పట్టణ ఫ్యాన్సీ అసోసియేషన్ పీఎస్‌టీలు ప్రభాకర్, దామోదర్, విశ్వేశ్వరరావు, ఆర్ఎస్.మూర్తి, వెంకటేశ్, రంగచంద్రశేఖర్ పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగిని మోసం చేసిన వ్యక్తి అరెస్టు

గుంటూరు ఈస్ట్: విశ్రాంత ఉద్యోగితో స్నేహంగా మెలుగుతూ రూ.67 లక్షలు కాజేసిన వ్యక్తిపై పట్టాభిపురం పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు.. జేకేసీ కాలేజీ రోడ్డులో నివసించే విశ్రాంత ఉద్యోగి వీర బ్రహ్మేశ్వరరావు నివాసం ఉంటున్నాడు. చిల్లర వెంకటేశ్వరరావు అనే వ్యక్తి బ్రహ్మేశ్వరరావుతో స్నేహంగా మెలుగుతూ మాయ మాటలు చెప్పి చెక్‌బుక్ తీసుకుని ఫోర్జరీ సంతకాలు చేసి బ్యాంకు నుంచి బ్రహ్మేశ్వరరావు అకౌంట్‌లోని రూ.67 లక్షలు డ్రా చేశాడు. ఆలస్యంగా గుర్తించిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన అనంతరం మంగళవారం నిందితుడు వెంకటేశ్వరరావును అరెస్టు చేసి ల్యాప్‌ట్యాప్, కొన్ని చెక్కులు, రూ.55 వేలు, రూ.50వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ స్వాధీనం చేసుకున్నారు.

ప్రతి కుటుంబ ఆర్థికాభివృద్ధే జగనన్న లక్ష్యం



వెంగళాయపాలెంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైస్ ఎంపీపీ పద్మావతి

గుంటూరు రూరల్: ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రజల ఇంటి ముందుకే అందజేస్తున్నారని రూరల్ మండలం వైస్ ఎంపీపీ ఇంటూరి పద్మావతి తెలిపారు. మంగళవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని వెంగళాయపాలెం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ప్రజలను కలిపి వారికి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. స్థానిక నాయకులు అబ్దుల్ నబీ, వెంకటరావు, గృహ సారథులు, వలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు పాల్గొన్నారు. పొత్తూరు గ్రామంలో 26వ డివిజన్ కార్పొరేటర్ శ్యామల వెంకటరమణాదేవి మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్యామల బ్రహ్మారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులున్నారు. ఏటుకూరు గ్రామంలో గృహ సారథులు, సచివాలయం కన్వీనర్లు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంపై అవగాహన కల్పించారు. మండలం కన్వీనర్ ఆళ్ల రవిదేవరాజు, డివిజన్ ఇన్‌చార్జ్ పెద్దింటి రామకోటి, ఏటుకూరి విజయసారథి, ప్రతివాద సురేష్, ద్రాక్షారం మీరజ్‌కుమార్, ఉగ్గిరాల ఉదయచంద్రరావు, సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రూ.లక్ష విరాళం అందజేత



హిందూ కళాశాల యాజమాన్యానికి చెక్కు అందజేస్తున్న రంగారావు, శేషారత్నం

గుంటూరు ఎడ్యుకేషన్: ఫార్మకాలజీ విభాగంలో ఉత్తమ ర్యాంకులు సాధించిన ఎం.ఫార్మసీ విద్యార్థులకు బంగారు పతకాలను బహుకరించేందుకు గాను వజ్జా భార్గవి నాగలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, ఏఎన్‌యూ విశ్రాంత ప్రొఫెసర్ వజ్జా రంగారావు, కార్యదర్శి శేషారత్నం కలిసి హిందూ ఫార్మసీ కళాశాలకు రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. మంగళవారం అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కరస్పాండెంట్ డాక్టర్ ఎస్. మధుసూదనరావుకు రూ.లక్షను చెక్కు రూపంలో అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ నాగ భూషణం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మాస్యూటికల్స్ విభాగాధిపతి డాక్టర్ ఏ. సీతాదేవి, ఫార్మాడి డైరెక్టర్ పి. సీతారామయ్య పాల్గొన్నారు.

జగనన్న పాలనలో రాష్ట్రం సుభిక్షం

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే మేకతోటి సుచరిత
- ఓబులునాయుడుపాలెంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'



చిన్నారితో ఆప్యాయంగా ఎమ్మెల్యే మేకతోటి సుచరిత

గుంటూరు రూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే మేకతోటి సుచరిత పేర్కొన్నారు. మంగళవారం ఓబులునాయుడు పాలెం గ్రామంలో ఆమె గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కేశం శ్రీలక్ష్మి హరనాథ్(బాజీ) ఆధ్వర్యంలో ప్రతి గడపకు తిరిగి సంక్షేమ లబ్ధిని వివరించారు. స్థానిక సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎమ్మెల్యే సుచరిత మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు రాష్ట్రంలో ప్రతి గడపకు అందుతున్నాయన్నారు. పార్టీలకు, కుల, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు చేరుతున్నాయని పేర్కొన్నారు. ఒక్కో కుటుంబం నాలుగేళ్లలో లక్షలాది రూపాయలు సంక్షేమ పథకాల రూపంలో లబ్ధి పొందాయని చెప్పారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవిస్తుంటే ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు, ఆయన దత్త పుత్రుడు ఓర్వలేక ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలే వారికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. సీఎం జగనన్నకు ప్రతి ఒక్కరూ అండగా నిలిచి రానున్న ఎన్నికల్లో అఖండ మెజార్టీని అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటూరు వెస్ట్ తహసీల్దారు సాంబ శివరావు, ఎంపీడీఓ శోభరాణి, జెడ్పీటీసీ గుల్జార్ బేగం, మండల కన్వీనర్లు ఆళ్ళ రవిదేవరాజు, గట్టు విజయ్‌కుమార్, ఆర్అండ్ బీ కార్పొరేషన్ డైరెక్టర్ పిల్లి మేరి, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు మెట్టు వెంకటప్పారెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ పుట్టా బాజీ, సాయి దుంపాల రాధ, కందుకూరి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారుల విస్తృత తనిఖీలు

గుంటూరు రూరల్: అక్రమ విద్యుత్ వినియోగంపై విద్యుత్ శాఖ విజిలెన్స్, ఆపరేషన్ విభాగాల అధికారులు మంగళవారం మండలంలో విస్తృతస్థాయి తనిఖీలు నిర్వహించారు. అడవితక్కెళ్ళపాడు, నల్లపాడు, మల్లవరం, తురకపాలెం, వీఆర్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.విజయకృష్ణ, ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ టి.శ్రీనివాసబాబు ఆధ్వర్యంలో 58 మంది అధికారులు 174 మంది సిబ్బంది 58 బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేపట్టారు. 3,545 సర్వీసులు తనిఖీ చేసి విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 187 మందికి రూ.11.57 లక్షల అపరాధ రుసుం విధించారు. మీటరున్నా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న నలుగురికి రూ.1.5 లక్షలు, అనుమతించిన కేటగిరి కాకుండా ఇతర కేటగిరిలో విద్యుత్ వాడుతున్న ముగ్గురికి రూ.80వేలు, అదనంగా విద్యుత్ వాడుతున్న 179 మందికి రూ.9.59 లక్షలు, అసలైన వాడకం కంటే బిల్లు తక్కువగా ఇవ్వబడిన ఒక సర్వీసును గుర్తించి వారికి రూ.40 వేల అపరాధ రుసుం విధించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ విద్యుత్ సర్వీసుల తనిఖీలు భారత విద్యుత్ చట్టానికి లోబడి ఉంటాయన్నారు. వినియోగదారులు వారి ప్రెమిసెస్‌లో ఉండే విద్యుత్ మీటర్లకు తప్పనిసరిగా సీ లు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఒక వేళ సీ లు లేకపోయినా తుప్పు పట్టినా, ఊడిపోయినా వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేసి కొత్త సీ లు వేయించుకోవాలన్నారు. అక్రమంగా పనిచేయని మీటరు నుంచి విద్యుత్‌ను వినియోగించినా, మీటరుకు బదులు వేరే మీటరు పెట్టినా.. అక్రమాలకు పాల్పడినా భారత విద్యుత్ చట్టం సెక్షన్ 135 ప్రకారం విద్యుత్ చౌర్యంగా పరిగణించి, వారిపై కేసు నమోదు చేసి అపరాధ రుసుం విధించటం జరుగుతుందన్నారు. ఎవరైనా విద్యుత్ అక్రమాలకు పాల్పడితే పూర్తి వివరాలతో 94408 12263, 94408 12360, 9440 812361 మొబైల్ నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. విద్యుత్ శాఖ డీఈఈలు ఎం.రవికుమార్, బి.రాజమోహన్, ఏఈ కె.కోటేశ్వరరావు, ఆపరేషన్స్ ఏఈ కేవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శంకర విజయేంద్ర సరస్వతి స్వామి పూజా కార్యక్రమాలు



అనుగ్రహ భాషణం పొందుతున్న జనచైతన్య హౌసింగ్ ప్రై.లిమిటెడ్ డైరెక్టర్ మాదల రత్నగిరి

నగరంపాలెం: స్థానిక బృందావన్‌గార్డెన్స్‌లోని కంచి కామకోటి పీఠ పాలిత వెంకటేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో భారతీ ధార్మిక విజ్ఞాన్ పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం కంచి కామకోటి శంకరాచర్య శంకర విజయేంద్ర సరస్వతి స్వామి మహాత్రిపుర సుందరీదేవి సమేత చంద్రమౌళీశ్వరస్వామి త్రికాల పూజలు, చండీయాగం, స్వామి అనుగ్రహ భాషణం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈనెల 10 నుంచి 13వ తేదీ వరకు అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలు జరుగుతాయని జనచైతన్య హౌసింగ్ ప్రై.లిమిటెడ్ డైరెక్టర్ మాదల రత్నగిరిబాబు తెలిపారు. కార్యక్రమంలో జనచైతన్య హౌసింగ్ ప్రై.లిమిటెడ్ డైరెక్టర్ మాదల శకుంతల, ఎండీ మాదల సుధాకర్ పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సర్వమత సమానత్వానికి ప్రతీక ఇఫ్తార్



ముస్లింలతో కలసి ప్రార్థన చేస్తున్న భాష్యం రామకృష్ణ

గుంటూరు ఎడ్యుకేషన్: పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ సర్వమత సమానత్వానికి ప్రతీక అని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం గోరంట్లలోని భాష్యం టెక్ క్యాంపస్‌లో రామకృష్ణ ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న ముస్లింలు అల్లాహ్ ఆశీస్సులు పొంది, ఆయురారోగ్యాలు, సంపదలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ముస్లిం మత పెద్ద మొహ్మద్ అబీద్ బాషా ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో రామకృష్ణ పాల్గొన్నారు. ఈసందర్భంగా ముస్లిం మత పెద్దలు ఉపవాస దీక్ష చేసే వారికి ఇఫ్తార్ విందు ఇవ్వడం వలన వారితో సమానంగా అల్లాహ్ నుంచి పుణ్యం లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల డైరెక్టర్ భాష్యం హనుమంతరావు పాల్గొన్నారు.

ఏపీ పీఎస్సీ వార్షిక క్యాలెండర్ విడుదల చేయాలి



సలాంబాబుకు వినతి పత్రం సమర్పిస్తున్న కేవీ సుబ్రహ్మణ్యం తదితరులు

గుంటూరు ఎడ్యుకేషన్: గ్రూప్-2తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేసేందుకు ఏపీపీఎస్సీ వార్షిక క్యాలెండర్ విడుదల చేయాలని ఏపీపీఎస్సీ సభ్యుడు సలాంబాబుకు ఏపీ నిరుద్యోగ ఐక్య వేదిక కన్వీనర్ కొల్లికొండ వెంకట సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం విజయవాడలోని ఏపీపీఎస్సీ కార్యాలయంలో సలాంబాబును కలసి వినతి పత్రం సమర్పించారు. నాలుగేళ్లుగా లక్షలాది మంది నిరుద్యోగులు గ్రూప్-2 ఉద్యోగాల భర్తీ కోసం ఎదురు చూస్తున్నారని, వాటిని భర్తీ చేసేందుకు తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేయాలని కోరారు. కేవీ ప్రవీణ్, రవికుమార్, భరత్, శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

ఏఎన్‌యూలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

ఏఎన్‌యూ: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని యూనివర్సిటీ అంబేడ్కర్ అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు మంగళవారం నిర్వహించారు. విద్యార్థుల నుంచి అనూహ్య స్పందన లభించింది. విజేతలకు బుధవారం డాక్టర్ అంబేద్కర్ జయంతి ముందస్తు వేడుకలలో బహుమతులు అందజేయడం జరుగుతుందని ప్రొఫెసర్ వై.అశోక్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.అబ్రహం లింకన్ తెలిపారు.